Andhra Bhoomi Dt 13/05/16

సెంటర్‌స్ప్రెడ్‌లో



రసూల్‌పురాలో మెట్రో కార్పొరేట్ ఆఫీసు

# రసూల్‌పురాలో మెట్రో కార్పొరేట్ ఆఫీసు



మెట్రో కార్పొరేట్ ఆఫీసు భవనం ఉన్న రసూల్‌పురా పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న మెట్రోరైలు ఎండి ఎన్వీఎస్ రెడ్డి

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, మే 12: మహానగరవాసుల చిరకాల స్వప్నమైన మెట్రోరైలు ప్రాజెక్టు మరో అడుగు ముందుకు పడింది. రసూల్‌పురాలో నిర్మిస్తున్న మెట్రోరైలు కార్పొరేట్ ఆఫీసును మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎన్వీఎస్‌రెడ్డి వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ కార్పొరేట్ ఆఫీసును ప్రారంభించిన తర్వాత ట్రాఫిక్ సమస్య ఎలా ఉంటుంది, ఎక్కడెక్కడ యూటర్న్‌లు ఏర్పాటు చేయాలన్న విషయంపై ఆయన నగర పోలీసు కమిషనర్ మహేందర్‌రెడ్డి, జీహెచ్‌ఎంసి కమిషనర్ జనార్దన్ రెడ్డిలతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. అయితే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బైపాస్ రోడ్డు పక్కనే ఈ కార్యాలయం ఉండటంతో ట్రాఫిక్ నివారణ చర్యలు తీసుకునే అంశంపై ఆయన అధికారులతో చర్చించారు. మినిస్టర్ రోడ్డు నుంచి రసూల్‌పురా వెళ్లే దారిలో రైట్ టర్న్‌ను ఆఫీసు వేళల్లో అనుమతించరాదని అధికారులు నిర్ణయించారు. ఆయా ప్రాంతాల్లో దెబ్బతిన్న మ్యాన్‌హోళ్లను గుర్తించి జీహెచ్‌ఎంసి, జలమండలి సంయుక్తాధ్వర్యంలో మరమ్మతులు చేయాలని సూచించారు. అంతేగాక, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఆఫీసు వేళల్లో ఈ ప్రాంతంలో మరింత ఎక్కువ మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను నియమించాలని ఎల్ అండ్ టి నిర్ణయించింది. ట్రాఫిక్ మళ్లింపులు, ఇతర ప్రమాద నివారణ సైనేజీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో మెట్రో ఎండితో పాటు జీహెచ్‌ఎంసి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.